# చంద్రిక

రచన :
కుమారి శశి.

సాయంకాలం,

చీకటి పడేందుకిక యెంతో కాలం లేదు. చిత్రావతీ లంకల మధ్య గులాబి వర్ణ ఛాయలో మిలమిలలాడే ఇసుక దిన్నెపై కూర్చొని, సంజరంగుల వెలుగులు పడి రంగులు మార్చుకొంటున్న చిత్రావతీ నీటి కదలికల క్రింద ముత్యాల్లా మెఱసే తెల్లని గవ్వలను చూస్తూంది చంద్రిక.

ఎందుకోగాని ఆమె మనసు కంపించి పోతూంది. భీకరమయిన వుద్వేగం గప్పున రగుల్కొంటూ, చల్లని ప్రకృతివడిలో గూడ వుక్క కలిగేటట్లు జేస్తూంది. ఆమె హృదిలో మెల్లగా ఆలోచనా తరంగాలు ప్రతి ధ్వనించినాయి. 'జీవితానికర్థమేమిటో కలలాగా, కథలాగా, అర్థంలేని జీవితం చూస్తూనే కోరుతుంది. కోరుతూనే అనుభవించాలంటూంది. అనుభవించాలని పోతే ముందు కష్టపడంటూంది. ఏమిటో అంతులేని కోరికలతో, ఎంతైన అనుభవాలతో, చిత్రమయిన పరిచయాలతో, నాటక రంగంలో నటిస్తూ... అంతాన్ని కాదు, సుఖవలయాన్ని చేరుకోమంటూంది జీవితం.

ఎన్నో గంటలు, ఎన్నో దినాలు, ఎన్నో మాసాలు, కందెనలేని బండ్లలా గరగరమంటూ దొర్లిపోయాయి. మెల్లిగా కదలితే అపాయమున్నట్లుగా...ఆకలౌతున్న బాటసారిలా, ప్రేమ భావాలతో తూలపోయే భావకవిలా, శోభనపు గదిలో ప్రవేశించే క్రొత్త పెళ్ళి కూతురులా, తిన్నగా ఆగుతూ మళ్లీ కదలుతూ యెంతో ముందుకి యెంతో కాలం కదలి పోయింది.

ఆ కాలప్రవాహంలో ఈతరాని దానిలా చంద్రిక కొట్టుక పోతుంది. విరహమనే సుడిగుండంలో గిర్రున తిరుగుతూ, ప్రణయమనే వాగుల్లో మెల్లిగా కదలుతూ, ప్రేమ పానీయాన్ని మింగుతూ క్రక్కుతూ కొట్టుక పోతూంది.

వీటికి బదులుగా హృదయంలో మండుకొనె తపన అహర్నిసలు అలమటింప జేస్తుంది. భరించరానిది, చూడరానిది, చూచినా కనరానిది. నా రెండు కన్నులే వేయి కన్నులైనా ఒక్క హృదయమె కొటి హృదయాలై ఎదలో భీకరంగ రగుల్కొంటున్న తపనాగ్నిని యెదుర్కొంటున్నా లొంగనిదై దొరకనిదై, కనరానిదై, ఎక్కడికో యెందుకో పరుగులెత్తింప జేస్తుంది.

నిరీక్షణలోనే తపించమని, తపనలోనే సుఖముందని, ఆ సుఖమె ధైర్యాన్ని పుంజింప జేస్తుందని, ఆ పుంజింపె నీకోర్కె దీరుస్తుందని, నిరీక్షణా ఫలితం లభిస్తుందని, అడుగడుగునా హెచ్చరించే తన మనోభావాలను నమ్ముకొని ఇన్నాళ్లు బ్రతికి కింది చంద్రిక. ఫలితం దక్కింది. మనోహర్ వచ్చాడు.

అతని కన్నుల్లోని తియ్యదనాన్ని అతని

చిఱునవ్వులోని మెఱుపు తీగను, ముద్దులొలికే అతని బుగ్గల్లోని మధురమైన మలుపును... ఏవీ తనివి తీరా తాను చూడలేదు. అతని విశాల వక్షస్సుమీద తలనిడుకొని, అతని చిలిపి కన్నుల్లోకి జూస్తూ, మనసు విప్పి ఏదేదో మాట్లాడాలనుకొన్న తలపు తలపుగానే వుండి పోయింది. అపుడే మళ్ళీ విరహంలో నలిగి పోవాలినా?! 'ఉహూః నాచేత కాదు. 'మను' ను వీడి ఒక్క నిముషముండలేను. తన ప్రాణదైవం 'మనూ'యె.

ఆమె ఆకాశం వైపు జూచింది. పలుచని మేఘాలు మెల్లగా తేలి పోతున్నాయి. లోకా న్నంత మబ్బు లావరించుకొన్నందువల్ల పున్నమనాటి శశి పలుచగానైన కన్పించ డము లేదు.

మెఱుపు మెఱిసింది. లోకమంతా ఒక్క సారలా వెలిగి మాసిపోయింది. ఆ క్షణకాలపు వెలుగులో కనిపించే అనీటి అలలపై తేలుతూ ఒక ఆకారం ఆమె వైపు వస్తూంది. ఆయా కారం ఎవరిది?—మెల్లి మెల్లిగా ఈమెను సమీపిస్తుందా కారం. దయ్యమా? భూతమా? ఏదీ కాదు దైవము. అదీకాదు ధ్యేయం, అవును నిజమే.

గాలి చల్లగా వీచింది. మేఘాలు మెల్లిగా తేలిపోయాయి. కలువలు సిగ్గుగా దరహాసం జేశాయి. ప్రకృతి సున్నితంగా నవ్వింది. కళ్ళు చీల్చుకొని అలలవైపు జూచిందామె.

ఆ శశి వెలుగుల్లో అలలపై తేలుతూ తన వైపు వచ్చే ఆకారపు స్పష్టమైన రూపు ఆమె కనిపించింది. ఎవరిదారూపు?.. తన దైవ ముది గట్టిగా 'మనూ' యని అఱచింది. వేగంగా ఇసుక దిన్నెల పైకి చేరుకొందా కారం. వుద్వేగంతో చంద్రిక ఎదుటి మూర్తి పాదాలను పసిపిల్లలా కావలించుకొంది. ఆమె కళ్ళ నుండి కన్నీళ్ళు వేగంగా ప్రవహిస్తూ, బుగ్గలపై నుండి జారి అతని పాదాల మీద పడుతున్నాయి.

'మనూ'

'చందూ!'

'మనూ!' వెళ్ళకు మనూ! నన్నొంటరిగా విడచి వెళ్ళకు'

'...............'

'వెళ్ళతారా?' ఆమె ఇంకా గట్టిగా అతని పాదాలను చుట్టివేసి వెక్కి వెక్కి ఏడ్చింది. మీరు వెళ్ళేదే నిజమయితే చంపి వెళ్ళండి'

'చందూ' బాధతో కూడిన బరువుతో అమె భుజాలని పట్టుకొని పైకి లేపుతూ మెల్లిగా అన్నాడు. చందూ! మానాన్నింత స్వార్థపరుడనుకో లేదు.

'మనూ...'

'చందూ...'

ఆ కంఠాల్లో చకోరపు విరహ సంగీతం ప్రతిధ్వనించింది.

జివ్వున వీచింది గాలి. రివ్వున ఎగిరి పోయాడు మను. చంద్రిక 'మనూ' యని గట్టిగా అరుస్తూ నీటి అలలవైపు జూచింది. అందరాని దూరంలో అలలపై తేలిపోతు న్నాడు మనోహర్.

'మనూ' కంఠం చించుకొని అఱచింది. ఆ పిలుపులోని శబ్ద తరంగాలు చిత్రావతీ నీటి తరంగాల్లో లీనవయి వాటితోబాటు ఘోష పెడ్తున్నాయి. 'ఆగు మనూ. నీవు లేకపోతే నీ చందూ లేదు. నేనూ వస్తున్నాను. ఆగవేం మనూ!' ముందు కడుగువేసింది, వెనుక నుండి 'చందూ ఆగు. ఏమిటి నీ పిచ్చి దూకకు.' అంటూ ఎవరో వ్యక్తి పరుగుతో

వస్తూ హెచ్చరిస్తున్నా, వినిపించుకోక చిత్రా వతీ నదీ గర్భంలోకి దూకింది చంద్రిక.

* * *

శరీరమంతా కనులు చేసుకొని చంద్రిక కళ్ళు తెఱవనే లేదు. ఆమె తలవైపు డాక్టరుగారు కూర్చొని మనోహర్ తొందరను జూస్తూ జాలి పొందుతున్నాడు.

ఆమె మెల్లిగా కదలింది. ముఖాన్ని పరికించాడాశతో మనోహర్. ఇంకొంతసేపుకు పెదవులు కదలించి అస్పష్టంగానొనిగింది. అందరూ ఆశతో ఆమెవైపు జూస్తున్నారు.

'మనూ' అంది పెదవులను చప్పరిస్తూ ఎంతో నీరసంగా మెల్లిగా ఆమె సమీపానికి జరిగి దీనంగా చంద్రిక పెదాలపైకి జూచాడు మనోహర్. అతని కళ్ళలో వేడీ అశ్రువులు గిర్రున తిరిగాయి. 'చందూ ఇక్కడే వున్నాను నీ సరసనే వున్నాను' అన్నాడు ఎంతో మెల్లిగా. చూడవేమి చందూ, నీ మను నీ చెంతనే వున్నాడు, చందూ! చూడవూ. హృద్వేగంతో వణికి పోతున్నాడు మనోహర్. చందూ! చందూ! గట్టిగా భవనప్పై అంతస్థులు దద్దరిల్లేటట్లటిచాడు.

మెల్లిగా ఆమె కళ్ళు తెఱచి మనోహర్ కళ్ళల్లోకి చూసింది. అప్పటి ఆమె చూపుల్లో చల్లని రక్తాశ్రువులు మందంగా వాలుతున్నాయి.

'చందూ!' అన్నాడు ఇంకా కొంచెము చంద్రిక పైకి వంగి. కన్నుల్లోనుండి అశ్రువులు జలజల చిత్ర నొసటిపై కురికాయి.

'మనూ!' ఇంకేమి అనలేకపోయింది. చేతులు చాచి అతనికన్నీటిని తుడిచింది. ఇకనన్ను వీడి పోరుకదూ! ఆమె పెదాలు వనికాయి.

'ఉఁ. హుఁ వీడిపోను'. నీవద్దనే వుంటాను చందూ అన్నాడు. ఇంకా ఏదో చెప్పాలని అతని పెదవులు కదిలాయి. కానీ చెప్పలేక చంద్రికపై వాలి పోయాడు. అతని బాష్ప బిందువులామె ఎదను అభిషేకం జేశాయి.

చంద్రికా మనోహరుల తలిదండ్రులు డాక్టరుతో సహా మెల్లిగా ఆ గదిని వీడిహాలులోకినడిచారు. అక్కడ కాఫీసేవిస్తూ, డాక్టరు 'ఏమిటండీ నాకేం అర్థంకావడంలేదు' అని తన సందేహాన్ని దాచుకోలేక అడిగేశాడు. మనోహర్ తండ్రి కొంతకాలం మౌనం వహించి నిట్టూర్చి ఏమీలేదండీ వీరిద్దరికి వివాహమయి నాలుగు సంవత్సరాల వుతూంది. వివాహమవుతూనే చదువులకోసం ఫారిన్ వెళ్ళిపోయాడు మనోహర్. ఈ నాలుగేళ్లు చంద్రిక విరహాన్ననుభవిస్తూ కాలం గడిపింది. వారంరోజుల క్రిందట మనోహర్ ఫారిన్నుండి తిరిగొచ్చాడు. వస్తూనే బెంగుళూరులో వుద్యోగం దొరికింది. అక్కడికి హాయేముందు చంద్రికను చూచి పోనీయమని పిల్చుకొని ఇక్కడికొచ్చాను. రెండురోజులవుతూంది లెండి ఇక్కడికొచ్చి. మరుసటిరోజే బెంగుళూరు పయనమని అంటూండగా వినినదేమో చంద్రిక.మనోహర్ వెళ్ళిపోయాడనే చింతతో ఆలోచిస్తూ చిత్రావతీ నదీగట్లు వెళ్ళిందేమో! అక్కడ కొంత కాలము ఏదేదో గొనుక్కొంటు వున్నదట. ఆమె వెంబడే తెలియకుండ పోయిన మనోహర్ చెప్పాడు లెండి. తరువాత 'మనూ' యని గట్టిగా అఱచి నదిలో కురికిందట, మావాడు వెనుకనుండి పిలుస్తున్నా వినిపించుకోకుండ. వెంబడే మనోహర్ బయటికితెచ్చాడు. అదృష్టంమంచిది

(తరువాయి 18వ పేజీలో)